క్లుప్తంగా

కంగ్టి వ్యవసాయాధికారిగా హరీష్‌పవార్



ఏఓను సన్మానిస్తున్న ఏఈఓలు

కంగ్టి(నారాయణఖేడ్): మండల వ్యవసాయాధికారిగా హరీశ్‌పవార్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన వెంకటేశం బదిలీపై కంది మండలానికి వెళ్లారు. విధులు చేపట్టిన పవార్ ఏఈఓలతో సమావేశమయ్యారు. మండలంలోని వ్యవసాయ భూములు, పంటలు, వరి, పత్తి కొనుగోలు కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. నూతనంగా వచ్చిన ఏఓను వ్యవసాయ విస్తరణాధికారులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంతోష్‌కుమార్, హన్మండ్లు, భార్గవ్, గీతా, నాగేందర్, యుగేందర్ వంశీ పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యం పెంచాలి



పాఠశాలలో తనిఖీ చేస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

కల్హేర్(నారాయణఖేడ్): విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాలని సిర్గాపూర్ ఎంఈఓ నాగరం శ్రీనివాస్ టీచర్లకు సూచించారు. మంగళవారం మండలంలోని గొడ్‌గాం, కిషన్‌నాయక్ తండా, కరణంతండా పాఠశాలలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పథకం పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఆర్పీ శివకుమార్ పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జగ్గారెడ్డి

సంగారెడ్డి: జిల్లా కేంద్రంలో సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించనున్న సదర్ సమ్మేళన కార్యక్రమం వాల్ పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. 16న రాత్రి 7 గంటలకు ప్రభుత్వ అతిథిగృహం వద్ద సదర్ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. యాదవులు జరుపుకొనే సదర్ ఉత్సవాల్లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి టోపాజి అనంతకిషన్, కూన సంతోష, యాదవసోదరులు, ప్రదీప్, బాలుయాదవ్ , శ్రీశైలం, శ్రీను, శ్రీకాంత్ తతదిరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం



మునిపల్లి(అందోల్): బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టాలని బీజేపీ జిల్లా నాయకులు మాణిక్‌రావు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. మంగళవారం మండలంలోని బుదేరా ఎల్లలింగ ఆశ్రమంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన ఇంటింటికి వివరించాలని కోరారు. యువత మోదీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ప్రతి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అయ్యప్పస్వామి, మండల నాయకులు సిద్దయ్యసేట్, శ్రీనివాస్, మన్‌సాన్‌పల్లి పోలీస్ వీరన్నతదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

సంగారెడ్డి: నియోజకవర్గ అభివృద్ధిపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం తగదని, రైతులకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద బస్‌షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించండి

- దాడులు చేయడం సరికాదు
- నియోజకవర్గం వ్యాప్తంగా నిరసనలు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

సంగారెడ్డి జోన్: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో విధి నిర్వహణలో ఉన్న కలెక్టర్, తహసీల్దార్లపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని రెవెన్యూ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో భాగంగా గ్రామాలకు వెళ్లిన అధికారులపై దాడులకు పాల్పడడం శోచనీయమన్నారు. వారిని వెంటనే అరెస్టులు చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడి హేయం

పటాన్‌చెరు టౌన్: ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులపై గ్రామస్తులు దాడి చేయడం హేయమైన చర్యని పటాన్‌చెరు రెవెన్యూ ఉద్యోగులు అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్‌కే రక్షణ లేకుండా పోతే మిగతా ఉద్యోగులకు పరిస్థితి ఏమిటని వాపోయారు. అధికారులు కేవలం ప్రభుత్వం చెప్పిందే చేస్తారని అలాంటి ఉద్యోగులపై దాడులు చేయడం ఎంతవరకు సబబు అన్నారు. ఇలాగే కొనసాగితే మేము విధులు ఎలా నిర్వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు. దోషులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కార్తీక్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల నిరసన



హత్నూరలో..

హత్నూర(సంగారెడ్డి): వికారాబాద్ జిల్లాలో అధికారులపై జరిగిన దాడికి నిరసనగా హత్నూర రెవెన్యూ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి తహసీల్దార్, సిబ్బంది మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అధికారులపై దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ లేకుంటే పాలనకుంటూ పడుతుందని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పర్వీన్ షేక్, డిప్యూటీ తహసీల్దార్ దావీద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో..



జహీరాబాద్ టౌన్

జహీరాబాద్ టౌన్: వికారాబాద్ కలెక్టర్, రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిపై మొగుడంపల్లి మండల రెవెన్యూ అధికారులు నల్లబ్యాడ్జీలతో మంగళవారం నిరసన తెలిపారు. భోజన విరామసమయంలో తహసీల్దార్ హసీనాబేగం, ఉద్యోగులు కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు భద్రత కల్పించాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిధులు కేటాయించాలని వినతి

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు: పటాన్‌చెరు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రెవెన్యూ డివిజన్, పాలిటెక్నిక్ కళాశాల, రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు తగిన సిబ్బందిని కేటాయించాలని రేవంత్ రెడ్డికి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలో చేపట్టబోయే పనుల వివరాలను నివేదిక రూపంలో అందజేశారు. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న నియోజకవర్గ పరిధిలోని నూతన కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటవుతున్నాయని అన్నారు. ఇందుకు అనుగుణంగా అభివృద్ధి చేయాల్సి ఉందని, అందుకు తగిన నిధులు కేటాయించాలని కోరారు. రిజిస్ట్రేషన్, ఆర్డీఓ కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయాలకు సంబంధించి స్థలాలు సిద్ధంగా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

నాయ్యం చేస్తామని ఆర్డీఓ హామీ



నిరసనలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రమాదవశాత్తు పారిశుద్ధ్య కార్మికుడు సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని తోటి కార్మికులు ఆందోళన చేపట్టారు. వారికి మద్దతుగా కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. మంగళవారం మున్సిపాలిటీలోని పాత కార్యాలయం ప్రధాన చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. మున్సిపల్ కమిషనర్కు వ్యతిరేకంగా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్మికుల వ్యక్తిగత భద్రత పట్టించుకోకపోవడం వల్లనే మృతి చెందాడని ఆరోపించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... అధికారుల తీరుపై మండిపడ్డారు. కార్మికులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న ఆర్డీఓ రవీందర్ రెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించి, నాయకులతో కలిసి చర్చించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని ఆర్డిఓ భరోసా ఇచ్చారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్ అందిస్తామన్నారు. కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. మృతుడి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించేలా కలెక్టర్‌తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు మేనేజర్లు మల్లికార్జున్ నిర్మలారెడ్డి, కౌన్సిలర్లు శ్రీకాంత్‌యాదవ్, సాయికిరణ్ రెడ్డి, నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి, రాజగోపాల్ సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు జైభీమ్ సంఘం సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ కుమార్‌యాదవ్



ఫోన్‌లో మాట్లాడుతున్న కుమార్‌యాదవ్

పటాన్‌చెరు టౌన్: డివిజన్‌లోని డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పలుకాలనీలో పర్యటించి, డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో పలుచోట్ల డ్రైనేజీ పైపులైన్లు సరిగ్గా లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందన్నారు. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జీహెచ్‌ఎంసీ డీజీఎం శివకృష్ణ దృష్టికి తీసుకువెళ్లాడు. స్పందించిన ఆయన రేపటి నుంచి మరమ్మతుల పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ చెప్పారు. కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

పటాన్‌చెరు టౌన్: సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్‌ను పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్, బండ్లగూడ, బాలాజీనగర్, ఆల్విన్ కాలనీల్లో రోడ్లు వర్షానికి దెబ్బతిని పూర్తిగా పాడయ్యాయని చెప్పారు. దీని కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. నూతన సీసీరోడ్ల నిర్మాణానికి రూ.1.20 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల తనిఖీ



కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న మాధురి

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మాధురి తనిఖీ చేశారు. మంగళవారం మండలంలోని నల్లవల్లి, గుమ్మడిదల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. రైతుల వద్ద నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు చేసిన వారంలోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ వుతాయన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొత్తపల్లి కానుకుంటలో..

కొత్తపల్లి కానుకుంట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జయశ్రీ రాజ్ తనిఖీ చేసి, కొనుగోళ్ల రికార్డులను పరిశీలించారు. త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. ఏఈఓ టోకెన్ జారీ చేసిన తర్వాత తూకం వేయాలన్నారు. రైతులకు రసీదులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శివకుమార్, కృష్ణ మెహర్, బుక్ కీపర్లు మాధవి, కల్పన పాల్గొన్నారు.

సర్వేకు పూర్తి సమాచారమివ్వాలి

జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ స్వప్న



సర్వేను పరిశీలిస్తున్న స్వప్న

హత్నూర (సంగారెడ్డి): సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా పూర్తి సమాచారాన్ని అందించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ స్వప్న అన్నారు. మంగళవారం హత్నూర మండలం గుండ్ల మాచ్నూర గ్రామంలో సర్వేను ఆమె పరిశీలించారు. ఎన్యుమనేటర్లు సర్వేను చేసేటప్పుడు పూర్తి వివరాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కుటుంబ యజమాని నుంచి అనుమతి సంతకాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. సర్వేను వేగవంతం చేయాలని చెప్పారు. ఆమె వెంట ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ యూసుఫ్ తదితరులున్నారు.

పకడ్బందీగా కుటుంబ సర్వే

కల్హేర్(నారాయణఖేడ్): సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ సంగ్రామ్ ఎన్యుమరేటర్లకు సూచించారు. మంగళవారం కల్హేర్ మండల పరిషత్తులో సమగ్ర సర్వే సమావేశం నిర్వహించారు. ఇంటింటికి వచ్చే సిబ్బందికి పూర్తి సమాచారం ఇచ్చి వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, ఎంఈఓ శ్రీనివాస్‌లు, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం



గేదెకు పరీక్షలు చేస్తున్న డాక్టర్

హత్నూర (సంగారెడ్డి): హత్నూర మండలంలోని రొయ్యపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ హేమలత, డాక్టర్ సంధ్యారాణి పశువులకు చికిత్సలు నిర్వహించారు. ఈ శిబిరంలో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు లేగ దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఎదకు వచ్చిన పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చికిత్స చేశారు. పశువులకు గాలికుంటు నిరోధక టీకాలను వైద్యులు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్‌వైజర్ అర్జునయ్య, నాగేష్, సుధాకర్, మొయిజుద్దీన్, కృష్ణ, సంగమేశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పటాన్‌చెరు టౌన్: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై కుర్షిద్ కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, రాయికోడ్ మండలం రాయిపల్లికి చెందిన బీల్గొండ (52), పచ్చకామెర్లు వ్యాధికి మందు తాగేందుకు పటాన్‌చెరు ఇస్నాపూర్‌కు వెళ్లి వస్తానని ఈనెల 10న ఇంట్లో చెప్పి వెళ్లాడు. అయితే, ఇస్నాపూర్ చౌరస్తా సమీపంలో కొబ్బరి బోండం షాపు వద్ద కూర్చున్న బీల్గొండ ఆపస్మారక స్థితికి వెళ్లాడు. 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



శ్రీనివాస్

పటాన్‌చెరు టౌన్: ఊరికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన అమీనపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అమీనపూర్ పరిధిలోని గ్రీన్‌విల్లాస్‌కు చెందిన శ్రీనివాస్ ఈ నెల 1న తన స్వగ్రామం సిద్దిపేటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారి వద్ద, స్థానికంగా వెతికిన ఆచూకీ లభించలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం

సంగారెడ్డి: పట్టణంలోని 12వ వార్డులో సంగారెడ్డి వెల్‌నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఈ క్యాంపులో 300 మంది రోగులకు ఈసీజీ, షుగర్, బీపీ తదితర వైద్య పరీక్షలు చేశారు. అతి తక్కువ ధరలకే ట్రీట్మెంట్ అందిస్తామని నిర్వాహకులు చెప్పారు. వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్స్ డా హరిత , మార్కెటింగ్ మేనేజర్ శివరామకష్ణ, హాస్పిటల్ సిబ్బంది కార్తీక్‌దాస్, సిమెమోల్, శిరీష , ధర్మనాయక్ పాల్గొన్నారు.

దివ్యాంగుల వివరాలు నమోదు చేయండి



ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న నర్సింలు తదితరులు

జహీరాబాద్ టౌన్: సమగ్ర కుటుంబ సర్వేలో వికలాంగుల వివరాలను నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు కోరారు. సంఘం నాయకులతో కలిసి మంగళవారం ఆర్డీఓ రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2106 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 21 రకాల అంగవైకల్యాలను గుర్తించడం జరిగిందన్నారు. సర్వే ఫాంలో 13 వరుస కాలంలో మీరు దివ్యాంగులా.. అని మాత్రమే అడిగారన్నారు. కులాలకు ఇచ్చిన ప్రాధాన్యం వికలాంగులకు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 21రకాల వికలాంగులకు కోడ్‌లు కేటాయించాలని కోరారు. ఈ మేరకు వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజకు వినతిపత్రం పంపామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజ్‌కుమార్, ఆశ్వాక్ తదితరులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతల స్వీకరణ

కొండాపూర్ (సంగారెడ్డి): కొండాపూర్ సీఐగా వెంకటేశ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కొండాపూర్ సీఐగా పనిచేస్తున్న చంద్రయ్య మల్టీజోన్ -2కు బదిలీ అయ్యారు. మల్టీజోన్-2లో సీఐగా విధులు నిర్వహించిన వెంకటేశ్ కొండాపూర్‌కు బదిలీ అయ్యారు. అనంతరం సీఐ మా ట్లాడుతూ.. ప్రజల సహకారంతో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పని చేస్తానన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

సదాశివపేట(సంగారెడ్డి): విద్యుత్ లైన్ల నిర్వహణ, మరమ్మతులో భాగంగా పట్టణంలోని 33బై11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి 11కేవీ సదాశివపేటటౌన్ ఫీడర్, రాఘవేంద్రనగర్, గురునగర్, హనుమాన్‌నగర్, ఎవరెస్ట్, అయ్యప్ప మందిరం, సాయిబాబా మందిరం ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈపీ, మధుసూదన్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

◆ **బైక్ వేలం**

సంగారెడ్డి రూరల్: గంజాయి కేసులో పట్టుబడ్డ యమహా ఎఫ్‌జెడ్ 2014 మోడల్ బైక్‌ను బుధవారం వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నజీర్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు సంగారెడ్డి ఎక్సైజ్ కార్యాలయానికి రావాలని తెలిపారు.

◆ **క్రీడాపోటీలు ప్రారంభం**

నారాయణఖేడ్: సాంఘిక సంక్షేమ గురుకులంలో జరుగుతున్న 6వ జోన్ పరిధికి సంబంధించి, 10వ జోన్‌స్థాయి క్రీడాపోటీలను ప్రత్యేక అధికారి భీమయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారులను కలిసి పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. నారాయణఖేడ్ పాఠశాలలో క్రీడోత్సవాల ఏర్పాట్లు, భోజన, వసతి ఇతరత్రా సదుపాయాలను పరిశీలించారు. జోనల్ కోఆర్డినేటర్ గణపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లాలు, సూపరింటెండెంట్ గంగాధర్, ప్రిన్సిపాల్ లింగారెడ్డి, ఆయా గురుకులాల ప్రిన్సిపాల్స్, పీఈటీలు పాల్గొన్నారు.



జహీరాబాద్ టౌన్: మండలంలోని కొత్తూర్(బి)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు టీషర్టులు, ఐడెంటీ కార్డులు, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం. ప్రియదర్శిని మాట్లాడుతూ.. జీవితంలో ఏది సాధించాలన్నా క్రమశిక్షణ అవసరమన్నారు. స్కూల్ యూనిఫాం కూడా క్రమశిక్షణ నేర్పింస్తుందన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ ఉంటే భవిష్యత్‌లో చక్కగా రాణిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, సిద్ధన్న, బాబు, భాస్కర్, ప్రసాద్‌బాబు, తారాబాయి, సునీతలు పాల్గొన్నారు.

◆ **బీజేవైఎం మండల అధ్యక్షుడిగా విష్ణు**

న్యాల్‌కల్(జహీరాబాద్): బీజేవైఎం న్యాల్‌కల్ మండల అధ్యక్షుడిగా విష్ణును నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ తెలిపారు. మంగళవారం న్యాల్‌కల్‌లో మండల సమావేశం ఏర్పాటు చేశారు. పదవి నియామక పత్రాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు గొల్ల భాస్కర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బీజేపీ మండల అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ చేతుల మీదుగా విష్ణుకు అందజేశారు. నాపై నమ్మకంతో బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసిన పార్టీ నాయకులకు విష్ణు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లేశ్, గంగ్వార్, రాహుల్, పాలింకర్ పాల్గొన్నారు.

◆ **విద్యార్థులు క్రీడల్లో రాణించాలి**

పటాన్‌చెరు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆర్సీఓ మెదక్ గౌతమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి మహాత్మాజ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి అండర్ -19 క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఇతర నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. క్రీడలతో ఆడటం వల్ల మానసికోల్లాసం, ఉత్తేజంగా ఉండవచ్చని చెప్పారు. ఈ పోటీలకు జిల్లాస్థాయి నుంచి 16 పాఠశాలలకు సంబంధించిన 525 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

◆ **సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిబాషా**



సంగారెడ్డి రూరల్: విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తానని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిబాషా అన్నారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన సాయి బాషని సంగారెడ్డి పట్టణ, పీఎంకే యువసేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయిబాషా మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను ఇచ్చిన ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణగౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలోని పీఎంకే యువసేన నాయకులు, జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ప్రయోజనం



అవగాహన కల్పిస్తున్న నిపుణుడు స్వామి

జహీరాబాద్: రైతులు భూసార పరీక్షలను చేయించుకోవడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డీడీఎస్-కేవీకే భూసార నిపుణుడు స్వామి అన్నారు. మంగళవారం న్యాల్‌కల్‌లోని మెటల్‌కుంట గ్రామంలో రైతులు, మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రైతులు విచ్చలవిడిగా మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారని, దీంతో పంటకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు భూమిలో నిర్జీవం అవుతున్నాయని వివరించారు. దీంతో పోషక లోపాలు ఏర్పడుతున్నాయన్నారు. సేంద్రియ ఎరువులను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో రైతులు ప్రభాకర్‌రెడ్డి, నందీశ్వర్‌రెడ్డి, షరీఫ్, ఇమ్రాన్, జనార్దన్‌రెడ్డి, బక్కారెడ్డి, నర్సింహులు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.